

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 250 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 06, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# రాజకీయం రంగులు మారుస్తుంది



**నమ్మిన వ్యక్తుల్ని నాశనం చేస్తుంది**

**జోకుడు వ్యవస్థకు రాజకీయం సొంతమైపోతుంది**

**తప్పును తప్పును ఒప్పు అంటే చాలు పనికట్టుకుని పగబడుతున్నారు**

**అక్రమార్కులను ఆకాశానికి ఎత్తుకొని మోస్తున్నది రాజకీయ నాయకులే**

**పగలు ప్రతికారాలతో రెచ్చిపోతున్న ప్రజాప్రతినిధులు**

**రాజకీయ నాయకుల దగ్గర బ్రోకర్ గాళ్ళు ఏది చెప్తే అదే వేదం**

**అవసరాల కోసం పార్టీలు మారిన వాళ్లంతా ఒరిజినల్ బ్రోకర్ గాళ్లే**

**ప్రజల పక్షాన నిలబడలేని నాయకులు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు : డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :

ఇలా బ్రతకాలి అనుకోవడం ఒక నిర్ణయం ఇలాగే బ్రతకాలి అనేది ఒక సాహసమని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.ప్రజాసేవ చేయడం కోసం రాజకీయాల్లోకి వచ్చామంటూ గొప్పగా ప్రచారాలు చేసుకుని ఎన్నికల్లో గెలిచిన నాయకులందరూ రాజకీయ రంగులు మారుస్తూ ప్రజలను మోసం చేస్తూ పూటకో మాట గంటకో అబద్ధం ఆడుకుంటూ నిజాయితీ పాలనలకు నిలువెత్తు నిదర్శనంగా సేవ చేస్తున్నామని భజన బ్యాచ్చీలతో భజనలు చేయించుకుంటున్నరన్నారు. మానవ జీవితంలో చిన్న పెద్ద కులం మతం పేదోడు లేనోడు గోప్పోడు తక్కువోడు అనే తారతమ్య బేధాలు ఎన్నైనా ఉండొచ్చేమో గాని ప్రకృతి దృష్టిలో ,కాలం దృష్టిలో మానవులు అనేవాళ్ళు అంతా సరి సమానమేనన్నారు. ముఖ్యంగా కాలం చాలా ప్రమాదమైనదని మనుషులు చేస్తున్న మోసాలను అన్నిటిని గమనిస్తూ తన మదిలో రాసుకొని దాచుకుంటుందన్నారు.మోసాలకు పాల్పడుతున్న ప్రతి ఒక్కరూ దెన్నైన తప్పించుకొనగలరేమో గానీ కాలం నుండి మాత్రం తప్పించుకోలేరన్నారు.విశ్వాసవంతమైన సేవకులమని ప్రచారం చేసుకునే వాళ్లంతా విశ్వాసఘాతకులుగా మారిపోతూ జనజీవనంలో

- మిగతా 2లో..

## బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం

బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు

మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక



2

## ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద

జలప్రవాహానికి నలుగురు మృతి

వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు

సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా

2



## నగరంలో మరోమారు భారీ వర్షం

బంజారాహిల్స్, కూకట్‌పల్లిలో కుంగిన రోడ్లు

హైదరాబాద్,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్):

హైదరాబాద్ నగరంలో పలు చోట్ల మరోమారు భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్ లో రోడ్డు కుంగింది. అకస్మాత్తుగా రోడ్డు కుంగడంతో అటుగా వస్తున్న నీటి ట్యాంకర్ అందులో పడిపోయింది. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్‌తోపాటు- క్లీనర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగానే రోడ్డు కుంగినట్లు అధికారులు చెబుతున్నారు. కుంగిన చోట రోడ్డు కింద నాలా పైప్‌లైన్ ఉన్నట్లు గుర్తించారు. రహదారి కుంగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాన్ని తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్‌తో పాటు రోడ్డు కుంగింది. దీంతో రహదారిపై రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. అదే రహదారిపై ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. ఫలితంగా స్టేషన్ నుంచి వై జంక్షన్ వరకు మురుగు నీరు ప్రవహిస్తోంది.

## ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం

చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం

ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

7





## కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ

అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం

తుమ్మడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది

తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్

ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు

వివరాలు 3లో

## పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

7

మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి

'విలీనం-విభజన' పుస్తకావిష్కరణలో వెంకయ్యనాయుడు

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE | సమస్యలపై సమరంగా | Jai Bheem TV STRUGGLE FOR JUSTICE | సామాన్యుడి ఆయుధంగా

# రాజకీయం రంగులు మారుస్తుంది

మొదటి పేజీ తరువాయి

ప్రజాజీవంలో పవిత్రతను కనపరుస్తున్నట్లు అతివినయంగా నటిస్తున్నారన్నారు.నాయకులను నమ్మి మోసపోతున్న ప్రజలు సామాన్యులని, అసౌకర్యవంతులని ఎప్పుడూ అనుకోవడానికి వీలు లేదన్నారు.కొంతమంది వ్యక్తులు అమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాలను త్యాగాలు చేసుకుంటూ ముందుకు సాగుతుంటే మరి కొంతమంది స్వార్ధపరులు ప్రజలను నిండాముంచి పైకి రావడం తప్ప వేరే సాధించింది ఏమీ లేదన్నారు.దేశంలోనే అతి భయంకరమైన మోసం సాంకేతిక కోణంలో కండ్లమందు కనబడుతుండగా దేశ వ్యాప్తంగా కొంతమంది పారిశ్రామికవేత్తలకు 16 లక్షల కోట్ల రూపాయలను రుణం మాఫీ చేసిన మోడీ ప్రభుత్వం బ్యాంకు ఖాతాలో మినిమం బాలన్స్ ఉంచే స్తోమత లేని పేదల నుండి 8,500 కోట్ల రూపాయలను వసూలు చేసిం దన్నారు.ఇంత పెద్ద మోసం కళ్ళ ముందు కనిపిస్తున్న రాజకీయ ప్రత్యర్ధులు ప్రభుత్వ వ్యతిరేకులు న్యాయస్థానాలు ఏమాత్రం ప్రశ్నించలేకుండా పోతున్నాయన్నారు.దేశాన్ని నట్టేట ముంచి ప్రమాదంలోనికి నెట్టివేసిన పాలకులందరూ దేశ ప్రజలచే గొప్పవాళ్ళమని ప్రచారాలు చేయించుకుంటున్నడం వినడానికి సిగ్గుకరమన్నారు. ప్రభుత్వ పక్షం ,ప్రతిపక్షం సందర్భం అసందర్భాల్లో అంతా ఒకటి గానే రాజకీయ పదవులను కాలానుకులాలుగా ఉంచుకుంటున్నారు.అక్రమార్కుల మాటలకు ఎక్కడ లేని విలువ ఉంటుందని వాళ్లను తట్టుకోవడం సామాన్య ప్రజానికమే కాదు కదా అపరమేధావులు ఆరితేరిన యోదుల వల్ల కూడా కావడం లేదన్నారు.స్వార్థపు రాజకీయ నాయకులు కసిధీర పదవులు అనుభవించి కాలం మారుతుండగానే రాజకీయ రంగులు మారుస్తూ వేరే పార్టీలలో చేరిపోవడం సిగ్గుకరమన్నారు.అబద్దాలకు మోసాలకు ప్రజా వ్యతిరేక విధానాలు ఆ ప్రజాస్వామిక కార్యకలాపాలకు ఆయువుపట్టుగా రాజకీయ నాయకులు అబద్ధాలు కొనసాగుతున్నాయన్నారు.పార్టీలు మారినోడు ప్రభుత్వాలను శాసిస్తుంటే, నాయకులను శాసిస్తుంటే ప్రభుత్వ ఏర్పాటు కోసం ప్రాణం పెట్టిన కుటుంబాల పరిస్థితి ఏంటని నిలదీశారు.మనిషి జీవితానికి అర్ధంలేని, మనిషి విలువకు రూపంలేని నేటి దినాలలో రాజకీయమనే ముసుగు ఎంతటి మోసాలకు పాల్పడుతుందో ప్రజలందరూ గమనించాలన్నారు.ఎక్కడ చూసినా ప్రజల్లో మార్పు వస్తే తప్ప రాజకీయ నాయకులకు మార్పు రాదని ప్రచారాలు చేసుకున్న వ్యక్తులందరూ రాజకీయ ప్రమాణాలతో ప్రజలను మోసగించిన రాజకీయ నాయకులు పార్టీలు మారుతూ ప్రజలను మోసగిస్తున్నంత కాలం రాజకీయ విలువలు దిగజారిపోతూనే ఉంటాయన్నారు.పదవులు అనగానే పడి సచ్చే నేతలు ప్రతి పార్టీలో 90 శాతం మంది ఉన్నారన్నారు.తెలంగాణ ప్రజలకు జరుగుతున్న నమ్మకద్రోహాన్ని ఎవరూ పసిగట్టలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడినది మొదలుకొని ప్రజల జీవితాలను ఏ విధంగా దిగజార్చాలి ప్రజల జీవితాలను ఏ విధంగా మోసగించాలి సామాన్య ప్రజలకు ఏ విధంగా అన్యాయం చేయాలి అనే దుర్బుద్ధితో మాత్రమే రాజకీయ నాయకుల అబద్ధపు పాలనలు కొనసాగించ బడుతున్నాయన్నారు.రాజకీయ నాయకుల నిజస్వరూపం బయటపడాలంటే ఈవీఎం మిషన్ల ద్వారా జరిపించబడుతున్న ఎన్నికల పద్ధతిని తొలగించి పేపర్ బ్యాలెట్ ఎన్నికలతో ఎన్నికల నిర్వహించాలని పేర్కొన్నారు.దేశ ప్రజల మనోభావాలు రాజకీయ నాయకుల అబద్ధపు మాటలతో పూర్తిగా విసుకు చెందినాయని వాటిని తిరిగి నిర్మించడం ప్రస్తుత కాలంలో ఏ రాజకీయ నాయకుని వల్ల కాదన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలకు మోసం చేస్తూ రాజకీయంలో కొనసాగుతున్న నాయకులను భజనలు చేస్తున్నంత కాలం వాళ్లకు ప్రజాసేవ అంటే గిట్టదన్నారు.నాయకులందరూ ప్రజా సేవను చేస్తున్నామంటూ అద్భుతంగా నటిస్తున్నారన్నారు.పదవులు కాపాడుకోవడం కోసం ఎంతటి మోసపు ప్రయత్నాలను చేస్తున్నారో నేటి రాజకీయాలను గమనిస్తే పూర్తిగా అర్థం అయిపోతుందన్నారు.రాజకీయాలను శాసించాలంటే నేటి తరంలో ముమ్మాటికి అది అసాధ్యమేనన్నారు.ప్రజల జీవితాలతో చెలగాటలాడుతున్న రాజకీయ నాయకులకు పుట్టగతులు ఉండవు హెచ్చరించారు.ప్రజలు నమ్మి మోసపోయారా నాయకులూ నమ్మించి మోసం చేస్తున్నారా ఎవరికీ అర్థం కాకుండా పోతుండగా నమ్మిన ప్రజల్ని మోసం చేస్తూ రాజకీయ పార్టీలు మారుతూ రాజకీయపు రంగులు మారుస్తున్న నాయకులు వాళ్ల నమ్ముకున్న సిద్ధాంతాలు కట్టుబాట్లను కాలరాస్తూ నమ్మకం లేని రాజకీయ పార్టీల్లో చేరిపోయి రాజకీయాలను స్వప్రయోజనాల కోసం వాడుకుంటూ రాజకీయపు దుర్బుద్ధిని ప్రదర్శిస్తున్నారు.పని తక్కువ పొగడ్తలు ఎక్కువ జరుగుతున్న నేటి దినాల్లో రాజకీయ నాయకులు ఏం చేయకుండా పొగడ్తల కోసం మాత్రం ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు.ప్రభుత్వాలపై ప్రజలకు నమ్మకం పోతున్నంత కాలం ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ ప్రతిపక్ష రాజకీయాలను విచ్ఛిన్నం చేస్తూ రాజకీయ రంగులు మార్చడం కోసం రాత్రింబగళ్లు తెగ ఆరాటపడుతున్నారు.తలను మించినోడు ఒకడుంటే తలన మించిన తలదన్నేటోడు మరొకడు ఉంటాడన్న సంగతిని ప్రతి రాజకీయ నాయకుడు గుర్తుకు పెట్టుకోవాలని సూచించారు.ప్రజలకు నిజాయితిగా సేవ చేయకుండా రాజకీయరంగులు మారుస్తున్న నాయకులకు కాలం భయంకరమైన సమాధానం చెప్పబోతుందన్నారు.

# బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

**అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం**

**బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు**

**మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక**

**ఖమ్మం,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు. ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ-, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు- జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

# రాజ్యసభలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది రాక

**అధికార పార్టీ తీరుపై మండిపడ్డ సభ్యులు**

**గందరగోళం మధ్య తొలుత వాయిదా**

**అమిత్ షా కనుసన్నల్లో నడుస్తోందన్న ఖర్గే**

**న్యూఢిల్లీ,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్):**

రాజ్యసభ జరుగుతున్న తీరుపై విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం అమిత్ షా కనుసన్నల్లో సభను నడుపుతున్నారని మండిపడ్డారు. మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహిస్తుండడం, ప్రతిపక్షాల గొంతులను అణచివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంతకు ముందు ఛైర్మన్ స్థానంలో ఉన్నవారు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడం కూడా సమావేశాల్లో భాగమే అని భావించేవారన్నారు. కానీ ప్రస్తుతం సభల్లో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా తమ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారంటూ మండిపడ్డారు. హోంమంత్రి అమిత్‌షా సూచనల ప్రకారం సభలో నడుచుకుంటున్నారని.. అసలు సభను నడిపిస్తున్నది మీరా లేక అమిత్ షా నా? అని డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలపై హరివంశ్ నారాయణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సిబ్బందిని సభలోకి తీసుకువచ్చారని.. వారు ప్రతిపక్ష నేతలను తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకోకుండా నిరోధిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు రాజ్యసభలో గందరగోళం సృష్టించారు. వారి వాదనను హరివంశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తోసిపుచ్చారు. ప్రతిపక్ష నేతలు సభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కేంద్రమంత్రి జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు ఎలా వ్యవహరించాలనే విషయాన్ని తాను చాలాసార్లు ఈ వ్యక్తులకు చెప్పినప్పటికీ వారు తమ తీరు మార్చుకోవట్లేదని మండిపడ్డారు. తాను దాదాపు 40 ఏళ్లకు పైగా ప్రతిపక్షంలో ఉన్నానని.. ప్రతిపక్ష స్థానాల్లో ఉన్న నేతలు ఎలా ప్రవర్తించాలో నేర్చుకోవాలంటే తన దగ్గర ట్యూషన్ చెప్పించుకోవాలని విపక్ష నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎందుకంటే వారు ఆ స్థానంలో కేవలం పదేళ్లు మాత్రమే ఉన్నారని మరో 40 ఏళ్లు అక్కడే ఉండాలి కాబట్టి ఇటువంటి విషయాలు నేర్చుకోవాలని చురకలు అంటించారు



# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

**తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యసభ**

**న్యూఢిల్లీ,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్):**

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు- స్వీకరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయలేనప్పుడు సాధారణంగా రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రపతి పాలన విధించడం పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలల వరకు ఉంటుంది. ఈ కాలంలో, కేంద్ర ప్రభుత్వం పాలనను పర్యవేక్షిస్తుంది. కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడానికి కొత్తగా ఎన్నికలు జరగవచ్చు. మణిపూర్‌లో జరిగిన అశాంతిలో ప్రధానంగా మెజారిటీ- మెయిటీ- కమ్యూనిటీ-, మైనారిటీ- కుకి- జోమి తెగల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ కోటాలు ఇంకా భూమి హక్కులకు సంబంధించిన వివాదాలపై ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ హింస వందలాది మంది మరణానికి దారితీసింది. సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో అక్కడ శాంతిభద్రతలను కాపాడేందుకు కేంద్రం రాష్ట్రపతి పాలనకు మొగ్గుచూపింది.

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

**ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద**

**జలప్రవాహానికి నలుగురు మృతి**

**వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు**

**సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా**

**డెహ్రాడూన్,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్) :**

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జలప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20-25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటు-న్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్‌ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్‌ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు- సమాచారం. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు- తెలిపారు. బాధిత ప్రజలకు సాధ్యమైనంతగా అన్ని విధాలా సహాయం అందిస్తామన్నారు. అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. మరోవైపు.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీఎం ధామీకి ఫోన్ చేసి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ధరాలీ ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు. ముఖ్యమంత్రి పుష్కర్ ధామీతో మాట్లాడి వివరాలు ఆరా తీసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయ బృందాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీగ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకు పోయింది. సముద్రం మీద పడిందా అన్న స్థాయిలో మేఘం వర్షించింది. దీంతో నీరు, అక్కడున్న మట్టి కలిసి భారీ ఎత్తున బురద వరద ధరాలిని కప్పేసింది. దీంతో ఇప్పుడు ఆ ప్రదేశం మరు భూమిని తలపిస్తోంది. చార్‌ధామ్ యాత్రికులు ఎక్కువగా ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. యాపిల్స్‌కు ప్రసిద్ధిగాంచిన ఉత్తరాఖండ్‌లోని హర్సిల్ లోయ ఇక్కడకు కేవలం 6 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇది ఉత్తరాఖండ్‌లో మారుమూల ఉన్న అత్యంత రమ్యమైన ప్రదేశాల్లో ఒకటి. దీని సమీపం నుంచే భాగీరథి నది ప్రవహిస్తోంది. రిషికేశ్ నుంచి బయల్దేరి చంబా, ఉత్తరకాశీ, హర్సిల్ మీదుగా ఇక్కడికి వెళ్లవచ్చు. సముద్రమట్టానికి దాదాపు 2,680 మీటర్ల ఎత్తున ఈ ప్రదేశం ఉంది. ఇక్కడి నుంచి గంగోత్రి ధామ్ కేవలం 20 కిలోమీటర్ల దూరం. గ్రామం మధ్య నుంచి జాతీయ రహదారి వెళుతుంది. చార్‌ధామ్ సహా ఇతర తీర్థయాత్రల సీజన్‌లో ధరాలీ గ్రామానికి సందర్శకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో లాడ్జిలు, అతిథి గృహాలున్నాయి. తక్కువ ధరలకే వసతి లభిస్తుండటంతో.. యాత్రికులు వీటి వైపు మొగ్గుచూపుతారు. ఇక్కడి నుంచి 32 కిలోమీటర్ల దూరంలో నీలాంగ్ లోయ ఉంది. భారత్-టిబెట్ మధ్య వ్యాపారం జరిగే పాత మార్గం ఇక్కడి నుంచి వెళు తుంది. ఇక్కడ రాత్రిళ్లు బస చేయడానికి అనుమతి లేదు. ఈ ప్రదేశాలను వీక్షించాలన్నా అటవీశాఖ అనుమతి ఉండాలి. ఇక ధరాలీ సమీపంలోని హార్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రికులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడ ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్ తాల్ ప్రదేశానికి టెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈ ప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది. ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు-చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు-కుపోయాయి. అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీ-మీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటు-ంటారు. ఇక 5 సెంటీ-మీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటు-వంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి.

# 2026 హజ్ యాత్రకు సన్నాహాలు

**ఒక్కొక్కరికి లక్ష సాయం కోసం హజ్ కమిటీ విజ్ఞప్తి**

**విజయవాడ,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్) :**

2026 హజ్ యాత్ర కోసం విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునఃకేటాయింపు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ముస్లిం సమాజం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ- ఛైర్మన్ షేక్ హసన్ భాషా తెలియజేశారు. మంగళవారం విజయవాడలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం విడుదల చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. దానికి సంబంధించిన మార్గదర్శకాలను పేర్కొంటూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. 2025 సంవత్సరానికి విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఎంచుకున్న తరువాత హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. 1,00,000 ల ఆర్థిక సహాయం మంజూరు చేసి విడుదల చేయవలసిందిగా కోరుచున్నమన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మరింత మంది హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ను ఎంచుకునేలా ప్రోత్సహించడంలో సహాయ పడుతుందన్నారు.

## సంపాదకీయం

# కన్నడనాట అత్యాచార కాండ !

ధర్మస్థలి....ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసిపోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధ్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోల ను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి,తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్‌ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండింది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. అత్యాచారాలు చేసి పైశాచికానందం పొంది, వాటిని సెల్ ఫోన్లలో వీడియోలు తీసి మురిసి పోయిన ప్రజ్వల్ లాంటి వారికి జీవిత ఖైదు సరిపోదు. అలాగే ధర్మస్థలిపైనా నిజాయితీగా విచారణ జరగాలి. అప్పుడే ప్రజల్లో భరోసా వస్తుంది. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దని చాటుకోవడానికి ఇదో మంచి అవకాశం. రాజ్యాంగం పుస్తకాన్నిపట్టుకు తిరుగుతున్న రాహుల్ ఈ విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధర్మస్థలి విషయంలోనూ నిగ్గు తేలేలా చేస్తే మంచిది.

## బీహార్ ఓటు సవరణపై నిరసనలు

**పార్లమెంట్ ముందు ఇండియా కూటమి ఆందోళన**

**న్యూఢిల్లీ,ఆగస్టు5 (జై భీమ్ న్యూస్):**

బీహార్‌లో ఎస్‌ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ పలువురు ఇండియా బ్లాక్ నేతలు పార్లమెంటులో నిరసన చేపట్టారు. ఎస్‌ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరుసగా పదవరోజైన మంగళవారం కూడా ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. పార్లమెంట్ మకరద్వారం సమీపంలో చేపట్టిన నిరసనలో వామపక్షాలు, డిఎంకె, టిఎంసి ఎంపిలు సహా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలు పాల్గొన్నారు. 'మన ఓటు-. మన హక్కు. మన పోరాటం', 'ఎస్‌ఐఆర్- సైలెంట్ ఇన్విజబుల్ రిగ్గింగ్' అని రాసి వున్న బ్యానర్లు ప్రదర్శించారు. 'స్టాప్ ఎస్‌ఐఆర్' ప్లకార్డులు, పోస్టర్లను ప్రదర్శించడంతో పాటు- పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీహార్‌లో ఓటర్ల ఓటు-హక్కును తొలగించడం లక్ష్యంగా ఇసిఐ కసరత్తు చేపడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఎస్‌ఐఆర్‌పై చర్చ చేపట్టాలంటూ పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. అయితే జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణించడంతో సోమవారం ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టలేదు.

# ఢిల్లీలో టెస్లా రెండో అడుగు

**ముంబై తరవాత ప్రారంభానికి సిద్ధం**
**11న షోరూమ్ ప్రారంభానికి నిర్ణయం**

**న్యూఢిల్లీ,ఆగస్టు5 (జై భీమ్ న్యూస్) :**

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది. దేశ రాజధాని ఢిల్లీలో తన సెకెండ్ షోరూంను తెరవబోతోంది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ఆగస్టు 11న ఓపెన్ చేయనుంది. ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు- తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ర్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది . రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. అయితే టెస్లాపై మోజుతో ఇండియాలో మార్కెట్ పెరుగుతందని భావిస్తున్నారు.



# అద్వానీ రికార్డు బ్రేక్

## అత్యధిక కాలం హోంమంత్రిగా అమిత్ షా

**న్యూఢిల్లీ,ఆగస్టు5 (జై భీమ్ న్యూస్):**

ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించినట్లుగానే హోంమంత్రి అమిత్ షా కూడా అత్యధిక కాలం హోంమంత్రిగా రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో ఎవరూ అందుకోలేని అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998-1999, 1999-2004 వరకూ ఎల్‌కే అద్వానీకేంద్ర హోం మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును అమిత్ షా అధిగమించారు. ఇక కేంద్ర హోం శాఖ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తన హయాంలో ఆర్టికల్ 370 రద్దు సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా దేశంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపుతున్నారు. మొత్తంగా అమిత్ షా అత్యధిక కాలం హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా రికార్డు నెలకొల్పాలరు.

## గువ్వలా ఎగిరిపోతున్న బాలరాజు

**కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నట్లుచర్చ**

**మహబూబ్‌నగర్,ఆగస్టు5 (జై భీమ్ న్యూస్):**

ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేయడం వెనక ఏమై ఉంటుందా అని అంతా చర్చిస్తున్నారు. ఇప్పుడే బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేయడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదు. అయితే ఆయన అధికార కాంగ్రెస్‌లోకి వెళతారన్న ప్రచారం కూడా ఉంది. ఇకపోతే బీఆర్‌ఎస్ పార్టీపై అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. భవిష్యత్తులో బీజేపీతో బీఆర్‌ఎస్ పొత్తు ఉంటుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత చెప్పినట్లుగానే పరిణామాలు ఉంటున్నాయని అన్నారు. బీఆర్‌ఎస్‌లో పరిణామాలు చూస్తుంటే పొత్తు పెట్టు-కున్నా ఆశ్చర్యం లేదని ఆక్షేపించారు. బీఆర్‌ఎస్, బీజేపీ వ్యవహారంపై ఎమ్మెల్సీ కవిత లాంటి నేతలు కూడా చెప్పారని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్‌లో తనకు భవిష్యత్తు లేదనే అసంతృప్తితోనే రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు. మంగళవారం గువ్వల బాలరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ నేతలు తనకు టచ్‌లోకి వచ్చిన మాట వాస్తవమని గువ్వల బాలరాజు స్పష్టం చేశారు. అచ్చంపేట నియోజకవర్గం ప్రజల అభిప్రాయం మేరకు ఏ పార్టీలో చేరాలో నిర్ణయం తీసుకుంటా నని తెలిపారు. బీఎల్ సంతోష్‌ను తాను ఎప్పుడూ విమర్శించలేదని చెప్పుకొచ్చారు. అప్పట్లో బీఎల్ సంతోష్ ఎవరో కూడా తనకు తెలియదని గువ్వల బాలరాజు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన టాస్క్‌ను మాత్రమే తాను పూర్తి చేశానని క్లారిటీ- ఇచ్చారు. బీఆర్‌ఎస్ నాయకత్వం.. ప్రజల్లో బలం లేని రెడీమేడ్ లీడర్స్‌ను నమ్ముకుంటుందని వ్యాఖ్యానించారు. జనరల్ నియోజకవర్గాల్లో దళితులకు సీట్లు ఇచ్చే దమ్ము బీఆర్‌ఎస్‌కు ఉందా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏడాదిన్నర కాలంగా బీఆర్‌ఎస్‌లో తనకు ప్రాధాన్యం తగ్గించారని గువ్వల బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు బీఆర్‌ఎస్ కార్యకర్తతో మాట్లాడినట్లుగా ఓ ఫోన్ కాల్ వైరల్ అవుతోంది. ఈ ఫోన్ కాల్‌లో ఏం మాట్లాడరంటే.. 'బీజేపీతో బీఆర్‌ఎస్ పొత్తు పెట్టుకుంటుందని లేదా విలీనం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. అలాంటప్పుడు మన అభ్యర్థిత్వం ఎగిరిపోతుంది. గతంలో బీజేపీతో నేను పోరాటం చేశా. బీఆర్‌ఎస్ కంటే ముందే నా దారి నేను చూసుకుని.. బీజేపీలో కలవడం మంచిదని నిర్ణయం తీసుకున్నా. పార్టీలో నన్ను కాదని నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఇచ్చారు. ఆ విషయం ఎంతో బాధించిందని గువ్వల బాలరాజు మాట్లాడుతు న్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీనినిబట్టి ఆయన కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని అంటున్నారు. ఇకపోతే జిల్లాకు చెందిన సిఎంగా రేవంత్ ఉండడంతో ఆయన అటువైపు మొగ్గు చూపుతున్నారని కూడా ప్రచారం. మొత్తంగా ఎటు వెళ్లినా ఇప్పటికిప్పుడు గువ్వలకు వచ్చే ఉపయోగం ఏమీ ఉండకపోవ్చు.

# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

**హైదరాబాద్,ఆగస్టు5 (జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. తెలిస్తే ఇంకా ఆధారాలు సేకరించేవాళ్లం అని వ్యాఖ్యానించారు. ఈ నివేదికలు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, రాజకీయ కక్షలు తీర్చుకోవడానికేనని హరీష్ తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలు చూసేలా ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. మహారాష్ట్రతో చారిత్రక ఒప్పందం చేసుకుని కాళేశ్వరం నిర్మించాం. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించిందా..?. ధవళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కాటన్ మీద కూడా ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కమిషన్ వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్‌ను కూడా భవిష్యత్ తరాలు దేవుడిగా కొలుస్తాయి. కాళేశ్వరం కమిషన్ పేరుతో వండి వార్చిన నివేదికను బయట పెట్టారు. మొత్తం నివేదికను బయటపెట్టలేదు. వాస్తవాలు బయటపెట్టాలన్నదే మా ఉద్దేశం. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు దండుకునేందుకు కమిషన్లు, ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు కోసం రాజకీయ కమిషన్లు. రాష్ట్ర మంతా కమిషన్లమయం చేశారు. కాంగ్రెస్, భాజపా కలిసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఏఎస్ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు- ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టిందని ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో దిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి





**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ జిల్లాలోని పెంబర్తి, వీర నారాయణపూర్ గ్రామాల్లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లాలో పైలట్ గ్రామాలైన హసన్ పర్తి మండలం పెంబర్తి, ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి గురించి కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఇల్లు మొదలు పెట్టని, బేస్మెంట్ వరకు వచ్చి ఆగిన ఇండ్ల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టి ఆరు నెలలు అవుతుందని, ఇంకా ఇండ్ల నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడం సరైంది కాదన్నారు. నిర్మాణ పనులు వేగంగా సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం రూ. 5 లక్షలను మంజూరు చేస్తుందని, వివిధ దశలకు ప్రభుత్వం అందిస్తున్నందున లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన ఇండ్ల నిర్మాణ పనులు మరింత ముందుకు సాగాలని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు అలాగే నిలిపివేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ముందుకు సాగకపోతే వాటిని క్యాన్సిల్ చేసి తదుపరి జాబితాలోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామన్నారు. లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, ఎల్కతుర్తి తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీఓ రవి, ఇతర అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# మృతుని వివరాలు తెలుపండి

**కాజీపేట రైల్వే ఇన్స్పెక్టర్**




**కాజీపేట జై భీమ్ న్యూస్**

ఆదివారం రోజున ఉదయం 8.30 గంటల కంటే ముందు జి ఆర్ పి కాజిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కాజిపేట హసన్పర్తి రైల్వే స్టేషన్ల మధ్య గల వడ్డేపల్లి ఆర్ఓబి బ్రిడ్జ్ కింద గల రైలు పట్టాల ప్రక్కన గల నీరు పోయే డ్రైనేజ్ నందు కాళ్లు చేతులు ముడుచుకొని గుర్తుతెలియని మగ వ్యక్తి వయసు సుమారు 65-70సం.లు, తన వేషధారణను బట్టి బిక్షాటన చేసే వ్యక్తిగా పైకి కనబడుచున్నాడు. అట్టి వ్యక్తి తన వ్యక్తిగత అనారోగ్య కారణాలవల్ల గాని, లేదా ఇతర కారణాల వల్ల గాని నిన్నా లేదా రెండు రోజుల క్రితం చనిపోయి ఉన్డవచ్చు. మృతుడి శరీరం వాసన వచ్చుచున్నది. మృతుడు పసుపు రంగు ఫుల్ హ్యాండ్ షర్ట్, బెల్లం కలర్ లోయర్ ధరించి ఎత్తు సుమారు 5.5 ఉన్నాడు. ఎడమ చేతి పై పుట్టుమచ్చ కలదు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీ నందు భద్రపరచడం జరిగినది. మృతుని ఆచూకీ తెలిసినచో జిఆర్పి ఎస్ఐ ఆర్పి 8712658609, 9440027342కి తెలుపగలరు.

# జగిత్యాల మున్సిపాలిటీలో విజిలెన్స్ దాడులు

**జగిత్యాల మున్సిపాలిటీలో జరిగిన పలు అక్రమాలపై 18మంది సభ్యుల విజిలెన్స్ టీం పలు సెక్షన్లలో ఫైళ్లను క్షుణ్ణంగా తనిఖీ**

**విజిలెన్స్ సీఐ వరుణ్**



**జగిత్యాల జిల్లా జై భీమ్ న్యూస్**

మున్సిపాలిటీలో జరిగిన పలు అక్రమాలపై విజిలెన్స్ అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. విజిలెన్స్ సీఐ వరుణ్ తో సహా 18 మంది సభ్యులతో కూడిన విజిలెన్స్ టీం పలు సెక్షన్లలో ఫైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. 2023 సంవత్సరం లో పలు అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఎంక్వైరీ చేపట్టినట్లుగా తెలుస్తుంది. మున్సిపాలిటీలో పలు సెక్షన్లకు సంబంధించిన సమాచారం కొరకే ఇదివరకే కొన్నిసార్లు లేఖలు రాసిన విజిలెన్స్ అధికారులు గత నెలలో జిల్లా కలెక్టర్ కు రిమైండర్ జారీ చేశారు. అయినప్పటికీ సోమవారం నేరుగా విజిలెన్స్ అధికారులే మున్సిపల్ లో తనిఖీలు చేయడం చర్చనీయాంశంగా మారింది.డీజిల్ బిల్లులు, బల్దియ వాహనాల రిపేర్లు, ట్యాక్స్ వసూళ్లు, ట్రేడ్ లైసెన్స్ తదితర విషయాలపై ఆరా తీశారు. పట్టణంలోని గోవిందపల్లి సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా పెద్ద మొత్తంలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఆయా నిర్మాణాలను పరిశీలించారని తెలిపారు. బల్దియాలోని రెవెన్యూ, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, అకౌంట్స్ విభాగాలకు సంబంధించి రికార్డులు పరిశీలించారని తెలిపారు.

## కాకతీయ విశ్వవిద్యాలయం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మరియు హ్యూమన్ రిసోర్స్ మానేజ్మెంట్ విభాగానికి చెందిన పరిశోధకుడు సుధీర్ కుమార్ కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్‌ను ప్రకటించారు

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



డాక్టర్ సుదీర్ కుమార్ హ్యూమన్ రిసోర్స్ మానేజ్మెంట్ ప్రాక్టీసెస్ ఇన్ రిటైల్ ఇండస్ట్రీ %-% ఎ కేస్ స్టడీ" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య సి.హెచ్ బలరాములు పర్యవేక్షణలో పూర్తీ చేసారు. ప్రస్తుతం డాక్టర్ సుధీర్ కుమార్ హైదరాబాద్‌లోని ప్రముఖ బహుళజాతి సంస్థలో హెచ్.ఆర్. ప్రొఫెషనల్‌గా పనిచేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, డాక్టర్.సుదీర్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చీమల బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి బిజెపి - ప్రతి గడప గడపకి బూత్ అధ్యక్షుడు" 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం అనే నినాదంతో గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మార్పురాలే, బతుకులు మారలే అని, కాంగ్రెస్, బిఆరెస్ దొందూ దొందే అని, అవినీతికి కంచుకోట కాంగ్రెస్, అవినీతిపై కట్టిన కోట బీఆరెస్, స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన కాంగ్రెస్. తమ పదవికాలం ముగిసినా, ఇంకా పెండింగ్ బిల్లులు కోసం నిరీక్షిస్తున్న సర్పంచులు. కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్ళు. విద్యుత్ కోతలు, అసంపూర్ణ ధాన్య సేకరణ, కౌలు రైతు భరోసా లేకపోవడంతో అన్నదాతల అష్టకష్టాలు. 2500/- ఆర్థిక సాయం, ఉచిత స్కూటీలు, కల్యాణలక్ష్మి తులం బంగారం కోసం ఆడబిడ్డల ఎదురుచూపులు. గ్రామీణ అభివృద్ధిని గాలికొదిలేసిన కాంగ్రెస్ అని ఆయన అన్నారు. సాగు చేసే రైతు బాగు కోరుతూ 31.2 లక్షల మందికి పెట్టుబడి సాయం అంధిచింది బిజెపి. అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ 40,000/- కోట్ల సబ్సిడీలు అంధిచిన బిజెపి. పండించిన ప్రతి గింజను కొంటూ వరి ధాన్య సేకరణపై 11ఏళ్లలో రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చిచింది బిజెపి. అంత్యోదయ లక్ష్యంతో 5.67 లక్షల కుటుంబాలకు చెందిన 1.9 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేసి అందరి ఆకలి తీర్చింది బిజెపి. గ్రామీణ జీవనోపాధి మెరుగుపర్చడం కోసం 56 లక్షల మందికి పని కల్పించి 22,000/- కోట్లు వెచ్చించింది బిజెపి. చట్టసభల్లో 33% రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో సాకరమైన మహిళా సాధికారత. గ్రామభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్నా.. మోదీ సంకల్పం సాకారం కావాలన్న.. అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి. చిత్తశుద్ధితో పని చేయగలగాలి. ఈ లక్షణాలు ఉన్న వారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తోంది. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, మీ గ్రామం అభివృద్ధికి తొడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్, మండల ప్రభారి రేసు శ్రీనివాస్ మరియు మండల ప్రధాన కార్యదర్శి జాటోత్ రవి, ఉపాధ్యక్షులు గోనె సంపత్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చీమల చంద్రయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్, మండల ఉపాధ్యక్షులు పాయలి యాకయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాదావత్ మారుతి, బూత్ అధ్యక్షులు నవీన్, భాస్కర్.వెంకన్న. కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తాటికాల నరసయ్య, సీనియర్ నాయకులు భోగ సుధాకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణను పట్టించుకోని కాంగ్రెస్

పెద్దపల్లి,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్): కాళేశ్వరం నివేదిక లీకులను పట్టించుకోమని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం నివేదిక పెట్టిన తర్వాతే స్పందిస్తామని, కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానిదా..కాంగ్రెస్‌దా అని చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బిజెపి చెబుతుందన్నారు. సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కానీ దీనిపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందన్నారు. నిజాయితీగా,చిత్తశుద్ధితో విచారణ జరగాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని, బిసి జాబితాలో ముస్లింలను కలపొద్దని కాంగ్రెస్ ను కోరారు. కాంగ్రెస్ కు బిసిలపై ప్రేమ ఉంటే మహేశ్వర్ గౌడ్ ముఖ్యమంత్రిని చేయాలని రాంచందర్ రావు పలుమార్లు డిమాండ్ చేసిన విషయం

# ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు జరిగేలా చూడాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎ అప్పయ్య**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**


జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కడిపికొండను సందర్శించారు. ఆశ డే కార్యక్రమ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100% ప్రభుత్వ ఆసుపత్రి కాన్పులు జరగాలని, ప్రతి మంగళ, శని వారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని, ఫీవర్ సర్వే, 100% ఏఎంసీ నమోదు, తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏఎన్సిలకు తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేయాలని, 100% ఎ.ఎన్.సి, పిల్లలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం చేయాలని, రాబోయే ఎన్ డి డి కార్యక్రమంలో 2 నుంచి 19 సంవత్సరాల పిల్లల వరకు అందరూ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రం మింగే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, జూనియర్ కళాశాల ప్రభుత్వ ,ప్రైవేటు, డిగ్రీ కళాశాలలు, అంగన్వాడి సెంటర్స్ లో ఉచితంగా పంపిణీ చేస్తారని తెలియజేశారు. ఆశా డే కార్యక్రమంలో భాగంగా ఆర్. సబిత రాణి ఎఎన్ఎం పలివెల్పుల సిహెచ్.శ్రీవాణి కడిపికొండలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హనుమకొండ. గత రెండు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏ.ఎన్.సి కేసులను 100% ప్రసూతి ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించినందుకు గాను సిస్టర్ ను మరియుఆశ కార్యకర్తను సన్మానించడం జరిగినది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రదర్శించిన శకటం నీ ఆదర్శంగా తీసుకొని ఎవరైనా సిస్టర్లు, ఆశా కార్యకర్తలు హనుమకొండ జిల్లాలో వారి యొక్క ఏఎంసీ కేసులను 100% ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ లక్ష్యాన్ని అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగే విధంగా ప్రోత్సహించినట్లయితే నగదు పారితోషం అందజేస్తామని జిల్లా వైద్యం, ఆరోగ్య శాఖ అధికారి తెలియజేశారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ శ్రీదేవి, పల్లె దావకాన వైద్యాధికారులు డాక్టర్ సంతోష్ డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ ఇర్ఫాన్, హెల్త్ సూపర్వైజర్లు సిస్టర్లు ఆశ కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి ఇంట్లో బుల్లెట్, గంజాయి స్వాధీనం

**హైదరాబాద్,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్):**

మీర్‌పేట్‌లోని ఓ ఇంట్లో తుపాకీ బుల్లెట్ కలకలం సృష్టించింది. ఓ యువకుడి దగ్గర బుల్లెట్లతో పాటు గంజాయి ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మీర్‌పేట్‌లోని ఎస్ఎల్ఎన్ ఎస్ కాలనీలో చంద్రశేఖర్ అనే వ్యక్తి రెండేళ్లుగా అద్దెకు ఉంటున్నాడు. హైదరాబాద్ లోని పలు ప్రాంతాలలో దొంగతనం చేసి అద్దె ఇంట్లో తలదాచుకుంటున్నాడు. పోలీసులు చంద్రశేఖర్ అరెస్ట్ చేసి బుల్లెట్‌తో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

# కాళేశ్వరం తెలంగాణ జీవధార, ప్రాణధార





### కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రపూరిత వైఖరి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాళేశ్వర కమిషన్‌పై రిపోర్ట్, ముఖ్యమంత్రి, మంత్రుల అసత్య ప్రకటనలపై మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయగా... బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు లైవ్ టెలికాస్ట్ చేయగా స్థానిక నేతలు వీక్షించారు. అనంతరం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమమే నీళ్లు నిధులు నియామకాలు ఎజెండాగా సాగింది. 60 ఏండ్ల స్వరాష్ట్ర కలను 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. సాధించిన తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మల్చేందుకు కాళేశ్వరం సహా అనే సాగునీటి భారీ ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ వారి హయాంలో నిర్మించడం జరిగింది. దేశంలోనే అత్యంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తైంది. తెలంగాణ సాగు, తాగు నీరు అవసరాలను తీర్చింది. జలయజ్ఞం పేరిట ధనయజ్ఞంగా సాగునీటి ప్రాజెక్టులను మార్చిన అనుభవం ఉన్న కాంగ్రెస్ కాళేశ్వర ప్రాజెక్టును సైతం అవినీతి మరకలు అంటించాలని చూస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రచారం ముమ్మాటికీ అబద్ధపు, అసత్యపు ప్రచారం మాత్రమే. కేవలం మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయి... ప్రాజెక్ట్ మొత్తాన్ని బద్నాం చేసే కాంగ్రెస్ చేస్తోంది. ఈ కాంగ్రెస్ అసత్య ప్రచారాన్ని తిప్పికొడుతాం. 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలు చేసే ధైర్యం లేక కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. కాంగ్రెస్ రోజుకో కమిషన్, విచారణ, ఎంక్వైరీ పేరుతో ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కేసీఆర్ పై బురద చల్లే ప్రయత్నం, కక్షపూరిత రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ తీరును ప్రజాక్షేత్రంలోనే ఎండగడుతాం. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, సుధీర్ కుమార్, మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ నూతన వెహికల్ ఇంచార్జ్ గా చిట్టిమళ్ళ మణిచందన్ ను నియమిస్తూ, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు



VAAGDEVI COLLEGE OF PHYSICAL EDUCAITON:: BOLLIKUNTA::WARANGAL
Practical Time Table of B.P.Ed 1st Year 2nd Semester (2024-2026) for the Academic year 2024-2025

| Sl. No | Date & Timings | Practical | | | |
|---|---|---|---|---|---|
| Day -1 | 04-08-2025 | PC 221-Track & Field (Jumping events) | PC 222-yoga | PC 223-Cricket | TP 231 –Teaching Practice _Out Door |
| | Name of the faculty & College (External) | P. BALASOWRAIAH | DR. G. SHASHIKANTH | DR. P. BHASKAR | DR. K. SRIDHAR KUMAR |
| | Name of the faculty & College (Internal) | Mr. P. Laxmipathi (VCPE) | Mr. K. Sreekanth (VCPE) | Mr. U. Ravinder (VCPE) | Mr. V. Ramanjaneyulu (VCPE) |
| 1 | Morning Session (6 am to 10 am) | Batch - 1 | Batch – 6 | Batch - 1 | Batch – 6 |
| 2 | | Batch -2 | Batch -7 | Batch -2 | Batch -7 |
| 3 | | Batch -3 | Batch -8 | Batch -3 | Batch -8 |
| 4 | | Batch -4 | Batch -9 | Batch -4 | Batch -9 |
| 5 | | Batch -5 | Batch -10 | Batch -5 | Batch -10 |
| 6 | Evening Session (3pm to 6.30pm) | Batch -6 | Batch -1 | Batch -6 | Batch -1 |
| 7 | | Batch -7 | Batch -2 | Batch -7 | Batch -2 |
| 8 | | Batch -8 | Batch -3 | Batch -8 | Batch -3 |
| 9 | | Batch -9 | Batch -4 | Batch -9 | Batch -4 |
| 10 | | Batch -10 | Batch -5 | Batch -10 | Batch -5 |
| Day- 2 | 05-08-2025 | PC 221-Gymnastics | PC 222-Ball Badminton & Kabaddi | PC 223-Hockey & Handball | TP 231 –Teaching Practice _Class room |
| | Name of the faculty & College (External) | P. BALASOWRAIAH | DR. G. SHASHI KANTH | DR. P. BHASKAR | DR. K. SRIDHAR KUMAR |
| | Name of the faculty & College (Internal) | Mr. P. Laxmipathi (VCPE) | Mr. P. Kishan (VCPE) | Mr. Syed Yaseen (VCPE) | Mr. V. Ramanjaneyulu (VCPE) |
| 1 | Morning Session (6 am to 10 am) | Batch - 1 | Batch – 6 | Batch - 1 | Batch – 6 |
| 2 | | Batch -2 | Batch -7 | Batch -2 | Batch -7 |
| 3 | | Batch -3 | Batch -8 | Batch -3 | Batch -8 |
| 4 | | Batch -4 | Batch -9 | Batch -4 | Batch -9 |
| 5 | | Batch -5 | Batch -10 | Batch -5 | Batch -10 |
| 6 | Evening Session (3pm to 6.30pm) | Batch -6 | Batch -1 | Batch -6 | Batch -1 |
| 7 | | Batch -7 | Batch -2 | Batch -7 | Batch -2 |
| 8 | | Batch -8 | Batch -3 | Batch -8 | Batch -3 |
| 9 | | Batch -9 | Batch -4 | Batch -9 | Batch -4 |
| 10 | | Batch -10 | Batch -5 | Batch -10 | Batch -5 |

Batch 1: 01,11,21,31,41,51,61,71,81,91
Batch 2: 02.12,22.32.42.52,62,72,82,92
Batch 3: 03,13,33,43,63,73,83,93
Batch 4: 04,14,24,34,44,54,64,84
Batch 5: 05,15,25,35,45,55,65,75,85,95
Batch 6: 06,16,26,36,46,56,76,86,96
Batch 7: 07,17,27,37,47,57,67,77,87,97
Batch 8 : 08,18,28,38,48,58,68,78,88,98
Batch 9 : 09,19,29,39,49,59,69,79,89,99
Batch 10: 10, 20,30,40,50,60,70,80,90,100
Ra admission / Supplementary if any: No

(Prof. P. Ravi Kumar)
Chairman, BOS, Physical Education
Kakatiya University, Warangal

(Dr. K. Sunil Reddy)
Principal, VCPE, Bollikunta, WGL
Vaagdevi College of Physical Education
BOLLIKUNTA, WARANGAL - 506 005

జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

ప్రస్తుత వెహికిల్ ఇంచార్జ్ శ్రీరామోజు కృష్ణమూర్తి పదవి కాలం పూర్తీ కావటం తో ఈ ఖాళి ఏర్పడింది, మణిచందన్ తిరిగి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ పదవిలో కొనసాగుతారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు మణిచందన్‌ను అబినందించారు.




రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ చైర్మన్, గౌరవ రిటైర్డ్ జడ్జి బి. శివశంకర్‌రావుతో పాటూ సభ్యులను కలిసి అభినందించారు హొంశాఖ స్పెషల్ సీఎస్ రవిగుప్తా ఐ.పీ.ఎస్, డీజీపీ డా. జితేందర్ ఐ.పీ. ఎస్, ఏ.డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్ ఐ.పీ.ఎస్. పలు అంశాలపై వారితో చర్చించారు. - జై భీమ్ న్యూస్ హైదరాబాద్

## మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ




జై భీమ్ న్యూస్ న్యూ ఢిల్లీ

వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధి పనులు, ఎయిర్ క్రాఫ్ట్ కార్యకలాపాలను వేగవంతం చేయాలంటూ కేంద్ర మంత్రిని కలసి వినతి పత్రం అందజేసిన ఎంపీ ఎమ్మెల్యేలు. న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని మంగళవారం శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ, బస్వరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే, పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఆ భూమిని విమానాశ్రయ విస్తరణ కోసం ఉచితంగా అందజేస్తుందని ఎంపీ తెలియజేశారు. మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధితో వరంగల్ ప్రజలకు మెరుగైన విమాన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటకం, వ్యాపారంతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్ లో విమానాశ్రయ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్ల తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన భూసేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

## బావిలో దూకి కుటుంబం ఆతహ్మహత్య

వికారాబాద్,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్): వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలో ఓ విషాదం చోటు–చేసుకుంది. చీమల్ దరి వద్ద అన్నా, చెల్లెలు బావిలో దూకి చనిపోయారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... చీమల్ దరి గ్రామంలోని ఓ వెంచర్ లో దంపతులు పని చేస్తున్నారు. దంపతుల మధ్య జరిగిన గొడవ తారాస్థాయికి చేరుకుంది. భర్తతో గొడవపడిన భార్య అలివేలు మనస్థాపానికి చెంది బావిలో దూకింది. భార్యను రక్షించాలని వెంటనే భర్త మాసయ్య బావిలో దూకాడు. అన్న, వదినను మునిగిపోవటం చూసి వారిని రక్షించేందుకు చెల్లెలు నాగమ్మ బావిలో దూకింది. బావిలో పడిన ముగ్గురిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. మొదట బావిలో దూకిన భార్య అలివేలు పరిస్థితి విషమంగా ఉంది.

## ఉచిత మెగాహెల్త్ క్యాంపు నిర్వహణ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి




జై భీమ్ న్యూస్ హన్మకొండ

పింగిళి మహిళా ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) వడ్డేపల్లి, హనుమకొండలో ఈరోజు కళాశాల హెల్త్ క్లబ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వడ్డేపల్లి సంయుక్త ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్ర మౌళి మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంపు లో నిర్వహించిన పదమూడు రకాల రక్త పరీక్షలు విద్యార్థినిలకు ఆరోగ్య సమస్యలను గుర్తించడానికి ఉపయోగ పడతాయని , వీటి ఫలితాలకు అనుగుణంగా తదుపరి చికిత్సను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు కొనసాగిస్తారని ,ఈ హెల్త్ క్యాంప్ ద్వారా 140 మంది విద్యార్థినిలు మరియు అధ్యాపకులు వివిధ రక్త పరీక్షలు చేయించకున్నారని అన్నారు. హెల్త్ క్లబ్ కన్వీనర్ డా.పి.సుభాషిణి, ఫిజికల్ ఎడ్యూకేషన్ ఇన్చార్జ్ జి.జ్యోతి మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వడ్డేపల్లి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కమలాకర్ , కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే మార్గం

కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య



జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ అవెన్యూ ప్లాంటేషన్, జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో, విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వాతావరణ మార్పులు, జీవ వైవిధ్యం రక్షణ మొక్కలపై ఆధారపడి ఉంటుంది. మొక్కలు మన భావితరాలకు అత్యవసరం," అని చెప్పారు. విద్యార్థులు, సిబ్బంది, వాలంటీర్లను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, ఈరోజు కార్యక్రమంలో పొగడ, అల్ల నేరేడు, చిందుగా, టెర్మినేలియా లాంటి 350 మొక్కలు నాటినట్టు తెలిపారు. వన మహోత్సవాన్ని విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో మరికొన్ని రోజులు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం వాలంటీర్లు సుమారు 200 మంది పాల్గొన్నారు అని జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు టి. వెంకటేష్, డా. కుమార స్వామి, డా. టి. రాధిక, డా. సుజాత, డా. సౌజన్య, డా. శైలజ, డా. రత్న మాల, డా. ఆర్. ప్రవీణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డా. బి. రమ, డా. ఎన్. సుదర్శన్, డా. బి. సుకుమారి ఉత్సాహంగా మొక్కలు నాటారు. అవెన్యూ ప్లాంటేషన్ ఇంచార్జ్ డా. పి. వెంకటయ్య, అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణతో పాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ (మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందినట్లు– సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆయన నివాసాల్లో సోదాలు జరిపి, సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అస్వస్థతకు గురైన సత్యపాల్ మాలిక్ ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది. ఆగస్టు 23, 2018 నుంచి అక్టోబర్ 30, 2019 వరకు జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా సత్యపాల్ మాలిక్ పనిచేశారు. ఆ సమయంలో ఓ పవర్ ప్రాజెక్ట్ టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేసింది. ఈ కేసులో తాజాగా ఆయన నివాసాల్లో సోదాలు జరిపిన సీబీఐ.. ఆయనతోపాటు మరో ఐదుగురి పేర్లను ఛార్జిషీటులో పేర్కొంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పాఠశాలలలో విద్యార్థులకు కనీస అవసరాలు సమకూర్చాలి

**వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్**
**కరీమాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన న్యాయమూర్తి**





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండా చూసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి ఎం.సాయికుమార్ సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను, వంటగది, స్టోర్ రూమ్, మూత్రశాల లను పరిశీలించారు. విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు . పలు రికార్డులను న్యాయమూర్తి తనిఖీ చేశారు. భోజనశాలలో విద్యార్థులకు వండిన అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థుల మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటుచేసిన లీగల్ లిటరసీ క్లబ్ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పాఠశాల పరిసర ప్రాంతాలను, తరగతి గదులను, మూత్రశాలలను, వంటగది తదితర ప్రాంతాలను ప్రతీరోజూ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలిగిననూ, ఎటువంటి న్యాయ సలహాలకైననూ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 లేదా 9391907362కు తెలియజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్ సురేష్, సీనియర్ న్యాయవాది యగ్నేశ్వర రావు, ప్రధానోపాధ్యాయురాలు మాదవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రపై అవగాహన సదస్సు

**డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిడబ్ల్యూడిఓ రాజమణి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**




ఐఎంఏ సమావేశమందిరం వరంగల్ నందు డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిడబ్ల్యూడిఓ రాజమణి వరంగల్ ల అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్, కంట్రోల్ యూనిట్ వరంగల్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు, సూపర్వైజర్లకు అవగాహన, శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటురోగం కాదు అంటించుకునే రోగం కాబట్టి ప్రతి ఒక్కరు క్రమ పద్ధతిలో జీవిస్తూ, మెలకువగా ఉండాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీ పేరు నమోదు చేసుకున్న వెంటనే అన్ని పరీక్షలతో పాటు ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని ప్రసవానికి ముందు 9వ నెలలో ఎయిడ్స్ పరీక్ష చేయించుకున్నట్లయితే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపినారు. వరంగల్ జిల్లాలో ఎయిడ్స్ పరీక్ష కేంద్రాలు ఎంజీఎం వరంగల్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నర్సంపేట, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట లలో ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు చేయబడునని తెలిపినారు. ప్రజలు స్వచ్ఛందంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ అయితే వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సూచనలతో తగిన చికిత్సలు తీసుకున్నట్లయితే, జీవన ప్రమాణం సాధారణంగా ఉంటుందన్నారు. జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ వరంగల్ రాజమణి మాట్లాడుతూ ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసే గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు అందించవలసిన సేవలను నిర్వహించాలని, అదేవిధంగా వారికి ఎయిడ్స్ పరీక్షలు చేయించి ,డాక్టర్ల సూచనలతో తగు చికిత్స అందించాలని కోరినారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ డిస్టిక్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యూనిట్ వరంగల్ ప్రజలలో అవగాహన కల్పించి ఎయిడ్స్ నియంత్రణలో కృషి చేస్తుందన్నారు. డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి కార్యక్రమంలో పి పి టి ప్రజెంటేషన్ ద్వారా ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి చెందే విధానము ,చికిత్సలు, పరీక్ష కేంద్రాలు, నియంత్రణ మార్గాలు, మొదలగు అంశాలపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి సాంబశివరావు డిఎం అండ్ హెచ్ ఓ వరంగల్, శ్రీమతి రాజమణి డి డబ్ల్యు ఓ వరంగల్ ,డాక్టర్ మోహన్ సింగ్ ప్రోగ్రాం అధికారి ఎయిడ్స్, అనిల్ కుమార్ డిప్యూటీ డెమో వరంగల్ ,స్వప్న మాధురి డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ ఎయిడ్స్, రామకృష్ణ ఐ సి టి సి సూపర్వైజర్, కమలాకర్ అసిస్టెంట్ అకౌంట్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యారంగాన్ని, వైద్య రంగాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి







**ఈనెల 12వ తేదీన జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**
**ఏ ఐ ఎఫ్ డి ఎస్, ఏ ఐ ఎఫ్ డి వై**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

విద్యారంగాన్ని, వైద్య రంగాన్నీ ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్, శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో విద్యార్థి సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది.. విద్య వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండాలని ప్రైవేటు రంగంలో ఉండకూడదని రాజ్యాంగం కల్పించిన విద్యా వైద్యం హక్కులను ప్రభుత్వాలు పేడ చెవిన పెడుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వాలు నేటికీ కూడా కార్పొరేట్ విద్యా వైద్యమును ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య వైద్య రంగాలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని వారు అన్నారు. చివరికి మంత్రులు ముఖ్యమంత్రులే ఈ కార్పొరేట్ విద్య, వైద్య కళాశాలలకు ప్రారంభం చేస్తున్నారు అంటే ఏ మేరకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను గౌరవించడం జరుగుతుందని నేటి విద్యార్థి యువత ఆలోచించాలని వారు విద్యార్థి యువజన లోకానికి పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా ఇచ్చేది లేదు. విద్య వైద్యం అందరికీ అందని ద్రాక్ష లాగా మిగులుతుంది ఈ పరిస్థితిలో విద్య వైద్యంతో పాటు సకల వర్గాల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని యువజన విద్యార్థి సంఘాలను వారు కోరారు. తక్షణమే విద్య వైద్య రంగాలను ప్రభుత్వ రంగాలలో కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, హనుమకొండ జిల్లా కార్యదర్శి నీల రవీందర్, యువజన విద్యార్థి నాయకులు పరిమళ గోవర్ధన్, ఐతమ్ నగేష్, పోలబోయిన రాజు, గాదె ప్రణయ్, కునుర్ రాజేందర్, కర్ర సీతారాం రెడ్డి, చీపురు ఓధయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్ల బోనాల జాతరలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి






**జనగాం జిల్లా (పాలకుర్తి) జై భీమ్ న్యూస్**

కొడకండ్ల మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల పండుగలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం ఎత్తి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు, యువత పెద్దఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రం యొక్క ఆరాధనా సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి పండుగలు సాంప్రదాయాలను కొత్త తరాలకు పరిచయం చేస్తాయనే విషయాన్ని ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి తెలిపారు. మహిళల భక్తి శ్రద్ధకు, సమాజంలో వారి పాత్రకు బోనాల పండుగ ప్రతిరూపమని వారు పేర్కొన్నారు. బోనం ఊరేగింపు సందర్భంగా డప్పు సప్పులతో గ్రామమంతా మార్మోగింది. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ స్వయంగా కలిసి అభినందించిన ఝాన్సి రాజేందర్ రెడ్డిని గ్రామస్థులు ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాఫీలను అందచేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసం లో గ్రేటర్ వరంగల్ 16 డివిజన్ ధర్మారంకి చెందిన అర్హులైన లబ్ధిదా రులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ప్రలోభాలకు, పైరవీలకి తావు ఉండదు అని అన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుంది, గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు, ప్రసవాల సంఖ్య పెరగాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని, అదేవిధంగా ప్రసవాల సంఖ్య పెరిగేవిధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం తనిఖీలలో భాగంగా ఓపి రిజిస్టర్, ఈ- ఔషధీ ఇండెంట్ చేసే విధానము, రోగులకు అందుతున్నటువంటి వైద్య సేవలు, ఫార్మసీ నిర్వహిస్తున్న తీరు, టీ హబ్ కు ల్యాబ్ శాంపుల్స్ పంపిస్తున్నటువంటి తీరును కలెక్టర్ పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను వైద్యాధికారి, వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమావేశంలో ఆశా కార్యకర్తలతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విధులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎఎం నుండి ఎంఎఎం పిల్లలను మానిటరింగ్ చేస్తున్న తీరును తెలుసుకుని ప్రతి ఒక్కరిని ఖచ్చితంగా మానిటరింగ్ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు 100% జరిగే విధంగా చూసుకోవాలని,ఇన్ పేషెంట్ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్, హెల్త్ సూపర్వైజర్ రామచంద్ర, ఆశా నోడల్ పర్సన్ ఎండి శుక్ర, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.






# సాహిత్యంపై అంతర్జాతీయ సదస్సు





**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

బెంగళూరు యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి గారు పదవీ విరమణ సందర్భంగా సాహిత్యం పై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఆశాజ్యోతి గారు తెలుగులో అనువదించిన కన్నడ నవల తేరు. ఆ నవలలోని పాత్రల యొక్క స్వరూప స్వభావాలపై కాకతీయ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ మంథని శంకర్ పత్ర సమర్పణ చేశారు.

# ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం

**చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం**
**ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**

**మేడ్చల్,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్):**

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ–, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నా మన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ– హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ–లు ఏర్పాటు– చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు– తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రేష్ యాదవ్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఇవిఎంలపై విశ్వసనీయత పోయింది

**బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి**
**కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బిఆర్ఎస్ డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్5(జై భీమ్ న్యూస్):**

భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు . బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు– కేటీ–ఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు– తెలిపారు. ముఖ్యంగా ఓట్లు– తొలగించేటటువంటి పక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు– చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు– వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు– కోల్పో వద్దన్నారు కేటీ–ఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు.

# స్కానింగ్ సెంటర్లు ఉన్న ఆస్పత్రులలో కచ్చితంగా నియమ నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ మార్గదర్శకాలు, నియమ నిబంధనలు స్కానింగ్ సెంటర్లు ఉన్న అన్నీ ఆసుపత్రులలో కచ్చితంగా పాటించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా లో లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం అమలులో భాగంగా వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో ఈ చట్టం పరిధిలో రిజిస్టర్ అయిన సెంటర్స్ పై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధమని, చట్టప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులలో ప్రభుత్వం నియమ నిబంధనలు కచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. లింగ నిర్ధారణ జరిపే వారి గురించి, చట్ట విరుద్ధంగా అబార్షన్లు నిర్వహించే వారి గురించిన సమాచారాన్ని తెలియజేసేందుకు సంబంధిత ఫోన్ నెంబర్ 6300030940 ను క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి ఆశా కార్యకర్త,అంగన్వాడి కార్యకర్తలకు తెలియజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో లింగ నిర్ధారణ చట్ట విరుద్ధం అనే వివరాలను తెలియజేసే పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. ప్రజలకు ముఖ్యంగా అప్పటికే ఆడపిల్ల కలిగి ఉన్న దంపతులకు లింగ సమానత్వం పై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ చేయాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ లీగల్ వాలంటీర్ల ద్వారా లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, వైద్య ఆరోగ్య శాఖకు సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా లింగ నిష్పత్తి తగ్గడానికి కారణాలను విశ్లేషిస్తూ దానికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా తనిఖీలు చేసి 8 సెంటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఏసిపి నరసింహారావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ మల్లయ్య, బన్ను ఆరోగ్య సేవల సొసైటీ ప్రతినిధి నీతి, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మంజుల, డెమో అశోక్ రెడ్డి, గణాంక అధికారి శ ప్రసన్నకుమార్, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విద్యా, సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విద్యా, సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి, టాస్ తదితర పథకాల అమలు, వాటి పురోగతి గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం పట్ల సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు తప్పనిసరిగా హెల్త్ చెకప్ చేయించాలన్నారు. పాఠశాలలకు సంబంధించిన వివిధ అంశాల సమగ్ర సమాచారం ఉండేవిధంగా రికార్డుల నిర్వహణ ఉండాలన్నారు. పాఠశాలలు, హాస్టల్స్ లో భోజనం ఎలా ఉంటుందని తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ నిర్వహించాలని, కిచెన్ కు ఉపయోగపడే కూరగాయల మొక్కలు పెంచాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు ఎల్పీజీ గ్యాస్ పొయ్యిలను వినియోగించేవిధంగా కనెక్షన్ తీసుకోవాలన్నారు. సులభంగా గ్యాస్ కనెక్షన్ పాఠశాలలకు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల పోస్టర్ను కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ఆవిష్కరింపజేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఆర్డీవో మేన శ్రీను, డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య, ఇతర ఎంఈఓలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

**రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?**
**ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్**
**తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం**

**న్యూఢిల్లీ,ఆగస్టు5 (జై భీమ్ న్యూస్):**

తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసంది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసు కోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్ష రాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట్రప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

# పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

**మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి**
**'విలీనం-విభజన' పుస్తకావిష్కరణలో వెంకయ్యనాయుడు**

**హైదరాబాద్,ఆగస్టు 5(జై భీమ్ న్యూస్):**

పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం–విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం–విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం – విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు. భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని సూచించారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్‌లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు వెంకయ్యనాయుడు. తన జీవితంలో రెండు సార్లు కంటతడి పెట్టానని గుర్తుచేసుకున్నారు. ఒకటి తన అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు... తాను తన అమ్మను చూడలేదని భావోద్వేగానికి గురయ్యారు. రెండోది పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి తనను ఉప రాష్ట్రపతిగా చేసినప్పుడు...తనకు రాజకీయాల్లో నుంచి వైదొలగడం ఇష్టం లేదని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తాను బీజేపీ ఆఫీస్‌కు పోలేదని వెల్లడించారు. తాను ఉప రాష్ట్రపతిగా దిగిపోయిన నాటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ ఆఫీస్ గుమ్మం తొక్కలేదని చెప్పుకొచ్చారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మృణాల్ ప్రేమలో ధనుష్

### చక్కర్లు కొడుతున్న రూమర్స్

కోలీవుడ్ స్టార్ ధనుష్ ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ మీడియా దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇటీవలే ఆయన 'కుబేర' మూవీతో విజయం అందుకున్నాడు. ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో రూపొందుతోన్న ఇడ్లీ కడై మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. హీరోగా మాత్రమే కాకుండా, దర్శకుడు, నిర్మాత, సింగర్‌గాను పేరు తెచ్చుకున్న ధనుష్ గురించి ఎప్పుడూ ఏదో ఒక రూమర్ నెట్టింట హల్‌చల్ చేస్తూనే ఉంటుంది. కొద్ది రోజుల క్రితం ధనుష్ సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో 18 ఏళ్ల పెళ్లి జీవితానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ధనుష్ పేరుతో పలు కథనాలు వెలువడుతున్నాయి. ఒకప్పుడు మీనాతో పెళ్లి వార్తలూ అని చక్కర్లు కొట్టాయి. అయితే మీనా వాటిని ఖండిస్తూ, అలాంటి సంబంధమే లేదు, మా పాపను బాధించకండి అంటూ స్పందించారు. ఇప్పుడు బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ ప్రేమలో ఉన్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ ఆమెతో సన్నిహితంగా కనిపించడంపై, వీరిద్దరి మధ్య స్పెషల్ బాండ్ ఉందని టాక్ స్పీడ్‌గా స్ప్రెడ్ అయింది. చేతులు పట్టుకుని మాట్లాడుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో లవ్ గాసిప్‌కు బలం చేకూరింది. ఇక మృణాల్ బర్త్ డే రోజే ధనుష్ ముంబైకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లడం, మృణాల్, అజయ్ దేవగన్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు హాజరవ్వడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. ధనుష్, మృణాల్ గతంలోను జంటగా కనిపించారు. జూలై 3న, రచయిత్రి–నిర్మాత కనికా ధిల్లన్ ధనుష్ తదుపరి చిత్రం 'తేరే ఇష్క్ మే' కోసం ఏర్పాటు–చేసిన పార్టీలో మృణాల్ సందడి చేసింది. కనికా షేర్ చేసిన ఫొటోల్లో మృణాల్, ధనుష్ సినిమా యూనిట్ తో కలిసి చిరునవ్వులు చిందిస్తూ ఫోటోలకు ఫోజులివ్వడంతో అప్పటి నుండే వీరిద్దరు డేటింగ్ చేస్తున్నారన్న రూమర్స్ గట్టిగా వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు ధనుష్ కానీ, మృణాల్ కానీ ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం వీరిద్దరిపై రకరకాల కామెంట్లు–కొనసాగుతున్నాయి.








# సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

### హీరోయిన్ మృణాళ్ ఠాకూర్

ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ– మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడకముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు. అయిన కూడా వారి ఆగడాలు ఆగడం లేదు. ఇక ప్రజంట్ మృణాల్ వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్నారు.

# ఉస్తాద్‌లోపవన్ షెడ్యూల్ పూర్తి

### దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి

పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు– తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు– హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ – హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు–కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.

# పృథ్వీరాజ్‌ను వదిలి షారూఖ్‌కు అవార్డా

### జాతీయ చలనచిత్ర అవార్డులపై విమర్శలు

జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది. 2023 బెస్ట్ యాక్టర్ గా జవాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృధ్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృధ్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృధ్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృధ్వి రాజ్ అద్భుతంగా నటించాడు. ఇక జవాన్ సినిమాలో షారుక్ నటన గొప్పగా ఏమి ఉండదు. ఓ రొటీన్ రెగ్యులర్ కమర్షియాల్ సినిమాలో ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఈ విషయమై నేషనల్ జ్యూరీని ప్రశించగా జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. ఆడు జీవితంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటన ఆర్టిఫిషయల్ గా ఉంటుంది. సహజత్వ లేదని జ్యూరీ ఛైర్‌పర్సన్ అశుతోష్ గోవారికర్ తో పాటు సహా జ్యూరీ సభ్యులు పలువురు భావించడంతో పృథ్వీరాజ్ కు అవార్డు దక్కలేదని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. స్వప్రయోజనాల ముందు ఎంతటి అద్భుతమైన నటన కనబరించిన ఇలానే ఉంటుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

